తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శుక్రవారం
21 నవంబర్ 2025
Follow :






# కర్కోటకుడు ఈ ఎంఈఓ

## విద్యార్థినుల పట్ల అసభ్యకర ప్రవర్తన

- డీఈఓకు టిఎస్ యుటిఎఫ్ యూనియన్ ఫిర్యాదు
- ఎంఈఓను వివరణ కోరిన డీఈవో
- ఆందోళనలో తల్లిదండ్రులు.. భయంభయంగా ఉపాధ్యాయురాలు

**వికారాబాద్ జిల్లా బ్యూరో నవంబర్ 20 (జనం సాక్షి) :** విద్యాసంస్థల్లో లైంగిక వేధింపులు ఒక్కొక్కటిగా వెలుగుచూస్తున్నాయి. ఉపాధ్యాయుడు లైంగికంగా విద్యార్థినీలను వేధిస్తే. మరోచోట విద్యార్థినీలతో పాటు విద్యాసంస్థలో పనిచేస్తున్న మహిళ ఉపాధ్యాయులను సైతం లైంగికంగా వేధిస్తున్న సంఘటన వెలుగులోకి ఇచ్చింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో విద్యావ్యవస్థ భ్రష్టు పట్టి లైంగిక వేధింపులకు నిలయంగా మారుతున్నట్టు తెలుస్తోంది. వివరాల్లోకెళ్తే.. వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల విద్యాధికారి అంజిలయ్య పాఠశాల విద్యార్థినిల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ మహిళ ఉపాధ్యాయులను ద్వందార్ధాలతో లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారని టీఎస్ యుటిఎఫ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వెంకటరత్నం ప్రధాన కార్యదర్శి ➤లోపలి పేజిలో



### నిర్లక్ష్యంగా ఉంటేనే కఠినంగా ప్రవర్తించాను :

అంజిలయ్య, ఎంఈఓ మర్పల్లి

విద్యార్థినులు, మహిళ ఉపాధ్యాయురాల పట్ల అసభ్యంగా ప్రవర్తించి లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారని టీఎస్ యుటిఎఫ్ డీఈఓ కు చేసిన ఫిర్యాదులో వాస్తవం లేదు. జిల్లా కలెక్టర్ జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు వివిధ పాఠశాలలను తనిఖీ చేసాం. అందులో భాగంగానే తనపై ఆరోపణలు చేసిన ఉపాధ్యాయుల పాఠశాలలను కూడా తనిఖీ చేశా. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే ఉద్దేశంతో విధినిర్వహణలో నిర్లక్ష్యం వహించిన ఉపాధ్యాయుల పట్ల కఠినంగా వ్యవహరించాం. అది జీర్ణించుకోలేక తనపై ఉపాధ్యాయ సంఘాలు బురదజల్లే ప్రయత్నం చేశాయి. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఫిర్యాదు చేస్తారుగానీ ఇక్కడ ఓ సంఘం ఎలా ఫిర్యాదు చేస్తుంది? ఇతర ఏ విషయంలోనూ నేను అక్రమాలకు పాల్పడలేదు. అవినీతి చేయలేదు.

రాజేంద్రనగర్ జోన్ అదనపు డీసీపీ సూచనలతో దేవాలయాలకు

# సోలార్ భద్రత

- ఎస్బిఐ, యూబీఐ, సీఎస్ఆర్ తో సోలార్ సీసీ కెమెరాలు ఏర్పాటు
- చిలుకూరు బాలాజీ అర్చకుడి మార్గదర్శనం
- చిలుకూరు బాలాజీ ఆలయం ముందడుగు



**మొయినాబాద్ నవంబర్ 20 (జనంసాక్షి) :** సామాజిక భద్రత సుస్థిర అభివృద్ధి రంగాలలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) ద్వారా దేశవ్యాప్తంగా బ్యాంకులు దేవాలయ భాగస్వామ్యానికి కొత్తదారిని చూపుతూ... గురువారం చిలుకూరు బాలాజీ దేవాలయం ముందడుగుతో మండల మున్సిపల్ పరిధిలోని ఆయా గ్రామాల దేవాలయాల్లో 60 సోలార్ సిసి కెమెరాలను ఏర్పాటు కోసం ఎస్బిఐ, యూబీఐ బ్యాంకులు సీఏస్ఆర్ తో సరఫరాదారునికి చెల్లింపును అందజేశారని, గ్రామీణ దేవాలయాల భద్రతను బలోపేతం చేయడమే కాకుండా పర్యావరణ అనుకూల పర్యవేక్షణ వ్యవస్థలను

➤లోపలి పేజిలో

## ఈనెల 24న కోడంగల్ నియోజకవర్గానికి రానున్న సీఎం రేవంత్ రెడ్డి

ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ ప్రతీక్ జైన్,ఎస్పీ నారాయణరెడ్డి




6

వంద పడకల ఆసుపత్రి నిర్మాణం చేయాలని

## భాజపా రిలే నిరాహారదీక్షలు

మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం



6

## రాష్ట్రపతి భవన్‌లో బాలల దినోత్సవం

పాల్గొన్న గండీడు జెడ్పిహెచ్ఎస్ విద్యార్థులు, ఉపాధ్యాయులు

### మేడ్చల్ జిల్లాలో 'ఇండియా స్టాండ్ అప్'

బందోబస్తు ఏర్పాట్లపై సమీక్ష

6

### ప్రజాసేవకు అంకితమైన మన ఎంపీ క్షేమంగా ఉండాలి

బిజెపి వికారాబాద్ అసెంబ్లీ కోఆర్డినేటర్ వడ్ల నందు

# టెట్ పాస్ కానీ 20 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులచే బోధన

**ప్రతి ఉపాధ్యాయుడు టెట్ పాస్ కావాలని ప్రభుత్వ నిబంధన**




**జిల్లేడు చౌదరిగుడా (జనంసాక్షి):** తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఉపాధ్యాయుడు పాఠశాలలో విద్యార్థులకు బోధించాలంటే తప్పనిసరిగా (టెట్) ఉపాధ్యాయ అర్హత పరీక్ష పాస్ అయ్యుండాలని ఆదేశాలు ఇచ్చింది. ఐదు సంవత్సరాల రిటైర్మె ంట్ కు దగ్గరలో ఉన్న ఉపాధ్యాయులకు మినహాయింపు కల్పిస్తూ ఆదేశాలు ఇవ్వడం జరిగింది. వివరలోకి వెళ్తే రంగారెడ్డి జిల్లా జిల్లేడు చౌదరిగుడా మండల పరిధిలో 41 ప్రభుత్వం పాఠశాలలు, 3 ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య మొత్తం 2915. మూడు ప్రైవేటు పాఠశాలల్లో 650 విద్యార్థులు ఉన్నారని అధికారులు తెలిపారు.ప్రాథమిక, ఉన్నంత పాఠశాలలు కలిపి మొత్తం 44 ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలలో బోధించే 161మంది రెగ్యులర్ ఉపాధ్యాయులు బోధిస్తున్నట్లు తెలిపారు. ఇందులో 20 మంది ఉపాధ్యాయులు టెట్ పరీక్ష పాస్ కాని వారు ఉన్నారని అధికారులు తెలిపారు. వీరు ఏ ఏ పాఠశాలలో బోధిస్తున్నారో వివరణ కోరగా ఇందుకు ఎంఈఓ కిరణ్ కుమార్ రెడ్డి నిరాకరిం చారు. 2012 కంటే ముందు డీఎస్సీ రాసి ఉద్యోగం కొట్టిన ఉపాధ్యాయులు నేటికీ టెట్ పరీక్ష పాస్ కాలేకపోయారు తెలంగాణలో ఇప్పుడున్న ప్రభుత్వం ఉపాధ్యాయుల పట్ల కీలకంగా వ్యవహరిస్తుంది టెట్ పరీక్ష పాస్ కానీ ఉపాధ్యాయులను ఉద్యోగాల నుండి తీసి పడేసేలా ముందు అడుగులు వేస్తుంధి. వీళ్ళ ఉద్యోగాలు ఊడకుండా ఉపాధ్యాయ సంఘాల యూనియన్లు బడా నేతలతో పావులు కలుపుతున్నాయి.వీళ్ళ ఉద్యోగాలు ఉంటాయా ఊడుతాయా వేచి చూడాలి. అదేవిధంగా టెట్ పరీక్ష పాసైన నిరుద్యోగులు ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నారు.

# నీటి సంపులో పడి గృహిణి మృతి




**ఉప్పల్ నవంబర్ 20 (జనంసాక్షి):** ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రామం తపూర్ కేసీఆర్ నగర్ లో విషాదం చోటుచేసుకుంది. ఇంట్లోని నీటి సంపులో పడి భారతి (49) అనే గృహిణి మృతి చెందింది. కుటుంబం 20 ఏళ్ల క్రితం శ్రీకాకుళం నుంచి హైదరాబాద్ వచ్చి అద్దె ఇంట్లో నివసిస్తూ జీవనం సాగిస్తోంది . నీటి సంపులో పడిపోయిన భారతిని బయటకు తీసి 108 సిబ్బంది కి సమాచారం అందించారు. ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

# విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి



**ఉప్పల్ నవంబర్ 20 (జనంసాక్షి):** విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. రామంత పూర్ లో గల ఎస్ వి హై స్కూల్ లో జరిగిన సైన్స్ ఫేర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి .అనంతరం స్కూల్ లో ఏర్పాటు చేసిన సైన్స్ ఫేర్ లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్ రావు , పార్టీ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు స్కూల్ యాజమాన్యం వెంకటేశ్వర్లు, విజయ , పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



అమావాస్య సందర్భంగా ఉప్పల్ రింగ్ రోడ్డు వద్ద బాల ఆంజనేయ స్వామి అలాగే ఉప్పల్ బాగాయత్ లోని కాల భైరవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి .

# అన్నం పరబ్రహ్మ స్వరూపం

- ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి
- మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్

**తాండూరు నవంబర్ 20(జనంసాక్షి):** అన్ని దానాల కన్నా అన్నదానం గప్పదని, అన్నం పరబ్రహ్మ స్వరూపమని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్ పేర్కొన్నారు. గురువారం తాండూరు పట్టణం ఆదర్శనగర్ లో కోలువుదిరీన కట్ట మైసమ్మ ఆలయంలో కార్తీక మాసాం చివరిరోజు పురస్కరించుకొని, ఆలంపల్లి ప్రకాష్ దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్,మాజీ కౌన్సిలర్ నీరజ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అన్నదాతను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్ మాట్లాడుతూ కట్ట మైసమ్మ తల్లి అత్యంత మహిమగల దేవతాఅన్నారు. భక్తుల కోరుకున్న కోరికలు తీర్చే దైవమని తెలిపారు.గత 3 సంవత్సరాల నుంచి ఆదర్శనగర్ లోని కట్టమైసమ్మ ఆలయంలో అన్నదానం



చేస్తున్న ప్రకాష్ కుటుంబం ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని, అమ్మవారి అనుగ్రహం ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు. ప్రతి ఒక్కరూ ప్రకాష్ ను ఆదర్శంగా తీసుకొని. సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతను అలవర్చుకోవాలని తెలిపారు. కనీసం వారానికి ఒక రోజైనా ఆలయ సన్నిధిలో గడపాలని అన్నారు. నీ మతం నా మతం గొప్పది అంటూ వివాదాలకు పోకుండా, అన్ని మతాలకతీతంగా భగవంతుని పూజించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ పూజారి , భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# కాలభైరవ దేవాలయంలో రజిత పరమేశ్వర రెడ్డి ప్రత్యేక పూజలు



**ఉప్పల్ నవంబర్ 20 (జనంసాక్షి):** ఉప్పల్ హెచ్ఎండిఏ బాగాయత్ లోని లో కాలభైరవ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి. ఉప్పల్ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని మొక్కుకున్నారు.కన్నయ పంతులు ఆధ్వర్యంలో కాలభైరవ ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు జరిగాయి.ఈ కార్యక్రమం లో పూజల ప్రభాకర్ ,అలుగుల అనీల్ కుమార్ జనగాం రామకృష్ణ, కన్నమైన నరేష్ బజారు నవీన్ గౌడ్,బొడిగే మల్లేష్ కురుమ, అన్వార్ పాషా,మోహన్ నాయక్ పాల్గొన్నారు.

# నాసిరకం పనులతో ధ్వంసమైన రోడ్డును తక్షణం పునరుద్ధరించాలి



**రాజేంద్రనగర్, నవంబర్ 20 (జనం సాక్షి):** మణికొండ మునిసిపాలిటీ పరిధిలోని కిజ్రా కాలనీలో మురుగు కాలువ పనుల కోసం మాజీ కో-ఆప్షన్ మెంబర్ ఆధ్వర్యంలో చేసిన రోడ్డు త్రవ్వకాలు స్థానికులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తు న్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ స్థానిక అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, ప్రధాన సలహాదారుడు బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి గురువారం ప్రాంతాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. త్రవ్వకాలు చేసిన తర్వాత మట్టికుప్పలు, గుంతలను అలాగే వదిలేయడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని, వాహనదారులు, నివాసితులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. ప్రజా ధనం వృథా అవుతుండటంతో పాటు పౌరులకు నష్టం జరుగుతోందని విమర్శించిన, మణికొండ మునిసిపాలిటీ అధికారులు వెంటనే స్పందించి రోడ్డును పునరుద్ధరించి ప్రజలకు సౌకర్యాలు కల్పించాలంటూ కోరారు.

# రోడ్డుపై భవన నిర్మాణ చెత్త పారబోత పై జరిమానా



**రాజేంద్రనగర్, నవంబర్ 20 (జనంసాక్షి):** నార్సింగ్ పురపాలక సంఘం పరి ధిలో రోడ్లపై ఇష్టానుసారంగా చెత్త వేస్తే భారీ జరిమానాలు తప్పవని శాని టేషన్ ఇన్స్పెక్టర్ లచ్చిరాం హెచ్చరించారు. గురువారం నార్సింగి మున్సిపాలి టీలో నిర్మాణ చెత్తపై నార్సిటి పురపాలక సంఘంలో కమిషనర్ టి. కృష్ణమో హన్ రెడ్డి ఆదేశాలతో రోడ్ల పక్కన భవన నిర్మాణ చెత్తను అక్రమంగా పారబో తపై ఒక ట్రాక్టర్‌ను అధికారులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా లచ్చిరాం సంబంధిత వ్యక్తి కి రూ.15,000 జరిమానా విధించారు.

# శంషాబాద్‌లో ఎయిర్ గన్‌తో ఫైరింగ్ ఘటన



**రాజేంద్రనగర్, నవంబర్ 20 (జనంసాక్షి):** శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని వ్యక్తులు ఎయిర్‌గన్‌తో ఫైరిం గ్ చేసిన ఘటన వెలుగుచూసింది. శంషాబాద్ రూరల్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి తెలిపిన ప్రకారం ఫిర్యాదుదారుడు సమీర్ దాస్ (36) గోల్డ్‌స్మిత్, గత కొంతకాలంగా నర్కుడ గ్రామం వద్ద కొత్త ఇల్లు నిర్మించుకుంటూ ప్రతిరోజూ పనులు పర్యవేక్షించేవాడు. నవంబర్ 20 అర్ధరాత్రి 1 గంట సమయంలో సమీర్ దాస్, అతని అల్లుడు పింటు హాటి, అతని స్నేహితులతో కలిసి ఇంటి నుండి బయలుదేరే సమయంలో వారి బైక్ పనిచేయకపోవడంతో ఆటో కోసం చూస్తున్నారు. ఆ సమయంలో అక్కడ గుండా వెళ్తున్న ఒక ఆటోను ఆపి సిటీ కాలేజ్ వరకు వెళ్లాలనగా, కిరాయి విషయంలో వాగ్వాదం ఏర్పడిం ది.అప్పటివరకు మౌనంగా ఉన్న ఆ ఆటోలో వెనుక కూర్చున్న ఇద్దరు వ్యక్తులు ఫిర్యాదుదారుడిపై దూషణలు చేస్తూ దాడికి దిగారు. గొడవలో ఒకరు ఆటోలో ఉన్న ఎయిర్ గన్ తీసి సమీర్ దాస్ కుడి కడుపు భాగంలో కాల్పులు జరపడంతో ఆయనకు గాయం అయింది. అనంతరం పింటు హాటి అతని స్నేహితులకు కూడా కాల్చేస్తామని బెదిరించడంతో బాధితులు భయంతో పరుగులు తీశారు. అదే సమయంలో ఆ దుండగులు ఆటోలో పరారయ్యారు. తర్వాత బాధితుల సూచన మేరకు డయల్ 100 కు సమాచారం ఇవ్వగా పోలీసులు అక్కడకు చేరుకుని గాయపడిన సమీర్ దాస్‌ను లిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అనంతరం పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ



**తలకొండపల్లి నవంబర్ 20 (జనంసాక్షి):** తలకొండపల్లి మండల పరిధిలోని లింగారావుపల్లి గ్రామంలో అయ్యప్ప మహా పడిపూజ మహో త్సవం ఘనంగా నిర్వహించారు.గ్రామానికి చెందిన జినుకుంట్ల తిరుపతి గౌడ్ ఇంటి వద్ద అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవం, మధ్యాహ్నం మహాభిక్ష అన్నదాన కార్యక్రమం విక్రం గురుస్వామి ఆధ్వర్య ంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.స్వామియే శరణం అయ్యప్ప. .శరణం శరణం అయ్యప్ప..స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో లింగారావు పల్లి గ్రామం మార్మోగింది.ఈ మహా పడిపూజ మహోత్సవానికి పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు,భక్తులు పాల్గొని అయ్యప్ప నామ స్మరణం,భక్తి గీతాలు,భజన పాటలను ఆలపిం చారు.ఈ పూజా కార్యక్రమంలో నవీన్ స్వామి,చింటూ స్వామి,ప్రవీణ్ కుమార్ స్వామి, ప్రమోద్ కుమార్ స్వామి,శ్రీను గౌడ్,శేఖర్ గౌడ్,ప్రదీప్ గౌడ్, సత్తయ్య,తదితరులు ఉన్నారు.

# సఫిల్ గూడ చెరువు వద్ద ఉద్రిక్తత

- చెరువులో దూకేందుకు యత్నించిన కార్పొరేటర్ శ్రవణ్
- అభివృద్ధి పనులను అడ్డుకుంటున్న ఎమ్మెల్యే పై మండి పాటు



**మల్కాజిగిరి నవంబర్ 20 (జనంసాక్షి):** మల్కాజిగిరి డివిజన్‌కు మణిహారం వంటి సఫిల్ గూడ చెరువు అభివృద్ధి పనుల విషయంలో నెలకొన్న రాజకీయ వివాదం గురువారం పతాక స్థాయికి చేరింది. చెరువును అభివృద్ధి చేయడంలో అధికారులు కావాలనే జాప్యం చేస్తున్నారని ఆరోపిస్తూ మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ ఆందోళన చేపట్టారు. అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఆయన ఏకంగా చెరువులో దూకేందుకు యత్నించడంతో సఫిల్ గూడ చెరువు కట్ట ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.సఫిల్ గూడ చెరువు అభివృద్ధి పనుల కోసం మంజూరైన నిధులు ఉన్నా, పనులు మాత్రం గత సంవత్సరం నుండి ముందుకు కదలడం లేదని కార్పొరేటర్ శ్రవణ్ ఆవేదన వ్యక్తం చేశారు. చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్, పచ్చదనం పెంపు, మురుగునీరు నివారణకు సంబంధించిన పనులను అధికారులు కావాలనే నిలిపివేశారని ఆయన విమర్శించారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా చెరువు మరింతగా కలుషితమై గుర్రపు డెక్క పెరిగి దోమల బెడద ఎక్కువైందని, దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన వివరించారు. చెరువు అభివృద్ధి పనులు నిలిచిపోవడానికి కారణం ఎమ్మెల్యే జోక్యమేనని స్పష్టం చేశారు. అధికారులు పనులు మొదలు పెట్టబోయే ప్రతిసారి,స్థానిక ఎమ్మెల్యే ఉన్నతాధికారులపై తప్పుడు ఫిర్యాదులు చేస్తూ, బెదిరింపులకు గురిచేస్తూ పనులను నిలిపివేస్తున్నారునీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక ప్రజా ప్రతినిధిగా అభివృద్ధి పనులకు సహకరించాల్సింది పోయి,వాటిని అడ్డుకోవడం ప్రజా ద్రోహం అని మండిపడ్డారు. ఎమ్మెల్యే తీరుపై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ, ప్రజల కష్టాలను పట్టించుకోని ఈ వ్యవస్థలో ఉండలేనంటూ సఫిల్ గూడ చెరువులోకి దూకేందుకు యత్నించారు. ఆయన వెంట ఉన్న అనుచరులు, వెంటనే స్పందించి ఆయన్ను అడ్డుకున్నారు. ఈ ఘటనతో చెరువు వద్ద భారీగా జనం గుమిగూడారు. చెరువు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే అడ్డుకోవడంపై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ వివాదంపై మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, సఫిల్ గూడ చెరువు అభివృద్ధి పనులను చేపట్టాలని డిమాండ్ చేశారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన నేతలు



**తలకొండపల్లి నవంబర్20 (జనంసాక్షి):** మండల పరిధిలోని చౌదర్ పల్లి గ్రామానికి చెందిన మాడ్గుల చంద్రయ్య(70)అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం ఉదయం మృతి చెందారు.ఈ విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న మాజీ సర్పంచ్ రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఏమీరెడ్డి భగవాన్ రెడ్డి,బారాస నాయకులు మాజీ సర్పంచ్ చంద్రయ్య,మాజీ ఎంపిటిసి మాడ్గుల రామస్వామి,భాజాపా నాయకులు వడ్ల సత్యం,వారి ఇంటికి వెళ్లి పార్థివ దేహానికి నివాళులర్పించారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించారు.వారి దహన సంస్కారాల నిమిత్తం భగవాన్ రెడ్డి రూ,2500,ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా రూ,3 వేలు,వడ్ల సత్యం రూ,1100,పంచాయితీ కార్యదర్శి మహేందర్ రూ, 1000,లు ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..చౌదర్ పల్లి గ్రామ పంచాయితీలో పారిశుధ్య కార్మికుడిగా 20 సంవత్సరాలు గ్రామానికి ఎంతో సేవ చేశాడని కొనియాడారు.కార్యక్రమంలో దుడ్డు మల్లయ్య,జాజాల శ్రీను,మహేష్, రాములు,బాలయ్య,తుడం యాదగిరి,రామస్వామి, మల్లయ్య, జానయ్య, ఆంజనేయులు ,శ్రీశైలం,రామచంద్రయ్య,లింగం,జంగయ్య పాల్గొన్నారు.

## విద్యుత్ మరమ్మతు పనులను పరిశీలించిన కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్ నగర్, నవంబర్ 20 (జనంసాక్షి):** హయత్‌నగర్ డివిజన్ లోని భాగ్యలత ప్రధా న రోడ్డు మార్గంలో జరుగుతున్న విద్యుత్ స్తంభాల, విద్యుత్ తీగల మరమ్మతు పనులను స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత సమస్యలను అధికారులతో చర్చించి, పనులు వేగంగా, నాణ్యతా ప్రమా ణాలతో పూర్తి చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమం లో విద్యుత్ శాఖ ఏ ఈ నాగరాజు, సిబ్బంది, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## మచ్చ బొల్లారం డివిజన్ అభివృద్ధే లక్ష్యం కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్



**అల్వాల్, నవంబర్ 20 (జనంసాక్షి):** మచ్చబొల్లారం డివిజన్ రాయల్ ఎన్‌క్లేవ్ రోడ్ నెం.7లో రూ.10 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ శంకుస్థాపన చేశారు. పూర్తిగా జనంతో నిండిన కాలనీలో రాకపోకలు సులభతరం చేసేందుకే పనులు ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, శుకూర్, ప్రభాకర్ రెడ్డి, నరసింహా రెడ్డి, సురేందర్, అనిల్, బాల్ రెడ్డి, మహిళా సభ్యులతో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, నవీన్, సంపత్ యాదవ్, వెంకటేశ్ గౌడ్, ఆనంద్, రమేష్ పాల్గొన్నారు.

## తండ్రి జ్ఞాపకార్థం తనయుడు అల్పాహారం పండ్లు పంపిణీ



**తాండూరు నవంబర్ 20 (జనంసాక్షి):** పట్టణంలోని మాతా శిశు కేంద్రం జిల్లా ఆసుపత్రి లో గురువారం కీర్తిశేషులు నాగారం నరసింహులు ప్రథమ వర్ధంతి సందర్భంగా అల్పాహారం పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తాండూరు బిజెపి పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి ఆత్మకు శాంతి చేకురాలని కోరారు. తన తండ్రి కీర్తిశేషులు నాగారం నరసింహులు చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమానికి నాగారం నరసింహులు అభిమానులు బిజెపి కార్యకర్తలు కాంపౌండ్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్ కొలుకుల జగన్



**కుత్బుల్లాపూర్ నవంబర్ 20 (జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని మగ్దుమ్ నగర్ నుండి దేవమ్మ బస్తి వరకు చేపట్టిన రోడ్డు పనులను గురువారం డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జగద్గిరిగుట్ట డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి పరచడానికి తాను శాయశక్తుల కృషి చేస్తారని హామీ ఇచ్చారు. తాను కార్పొరేటర్గా ఎన్నికైన నాటి నుండి డివిజన్ ను అన్ని రంగాలలో ముఖ్యంగా మౌలిక వసతుల కల్పనలో రాజీ పడకుండా పనులను చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాపయ్య గౌడ్. వేణు యాదవ్. భోగ రాజేష్. శ్రీనివాస్. సత్యనారాయణ. బస్తీ వాసులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు

**చేవెళ్ల, నవంబరు 20 (జనంసాక్షి):** చేవెళ్ళ మండలం కౌకుంట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని ఐసిడిఎస్ సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి భాను ప్రకాశ్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ...18 సంవత్సరాల లోపు అమ్మాయిలకు, 21 సంవత్సరాల లోపు అబ్బాయిలకు వివాహం చేస్తే అది బాల్య వివాహం అవుతుంది కావున , బాల్య వివాహాలు జరిపితే రూ.1 లక్ష జరిమానా రెండు సంవత్సరాలు జైలు శిక్ష పడుతుందని, బాల్య వివాహానికి సహకరించిన ప్రతి ఒక్కరి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గ్రామ స్థాయిలోని అధికారులు బాల్య వివాహాలు జరగకుండా చూడాలన్నారు. బాల్య వివాహాలు చేస్తున్నట్టు సమాచారం తెలిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలని చెప్పారు. అనంతం నిర్వాహకురాలు శకుంతల మాట్లడుతూ...ప్రతి ఒక్కరూ బాల్య వివాహం జరగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.





**బొంరాస్ పేట నవంబర్ 20(జనంసాక్షి):** ఈనెల 23న దేశవ్యాప్తంగా నిర్వహించనున్న నేషనల్ మెరిట్ కం మిన్స్ స్కాలర్షిప్(ఎన్ఎంఎంఎస్- 2025) పరీక్షకు సన్నద్ధమవుతున్న మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్న త పాఠశాలకు చెందిన 40 మంది విద్యార్థులకు గురువారం ఉపాధ్యా యులు గ్రాండ్ టెస్ట్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు ప్రశాంత్ కుమార్, హరికాంత్, అనిల్ కుమార్,మధుకర్, పాల్గొన్నారు.

## ఓయూ పరిధిలో ప్రిన్సిపాల్స్ నియామకం

**ఓయూ నవంబర్ 20 (జనంసాక్షి):** ఉస్మానియా యూనివర్సిటీ ఓయూ పరిధిలోని వివిధ పరిపాలనా పరమైన నూతన అధ్యా పకులను నియమించారు. ఓయూ వీసీ ప్రొఫెసర్ కుమార్ వారికి నియామకపత్రా లు అందజేశారు. నిజాం కళాశాల ప్రిన్సిపాల్గా ఫిజిక్స్ విభాగానికి చెందిన ప్రొ. శ్రీనివాస్, సైఫాబాద్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్గా గతంలో ఓయూ ఫ్యాకల్టీ ఆఫ్ సైన్స్ డీన్గా వ్యవహరిం చిన ప్రొ. కరుణసాగర్ నియమితులయ్యారు. కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్గా ప్రొ. శేఖర్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్గా ప్రొఫెసర్ కాశీం, లా కళాశాల ప్రిన్సిపాల్గా ప్రొ. రాం ప్రసాద్, కంట్రో లర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొ. శశికాంత్కు బాధ్యతలు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.



**బొంరాస్ పేట,నవంబర్ 20 (జనంసాక్షి):** తుంకిమెట్ల గ్రామంలో గురువారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.పత్తి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు.జిల్లా కార్యవర్గ సభ్యుడు చంద్రయ్య మాట్లాడుతూ.. ఎకరాకు 12 క్వింటాళ్లు కొనాలని, సీసిఐ నిబంధన అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రమేశ్, శ్రీనివాస్, బాలప్ప తదితర సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

# పార్టీ పరంగా ఇచ్చే 42 శాతం రిజర్వేషన్ల బిక్షం మాకొద్దు



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 20 (జనంసాక్షి):** సర్పంచ్ ఎన్నికలు పార్టీ పరంగా నిర్వహించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధన సమితి సభ్యులు అడ్వకేట్స్ ముక్కాల యాదయ్య గౌడ్, ఆకుల బిక్షపతి అన్నారు. పార్టీ పరంగా ఇచ్చే 42 శాతం రిజర్వేషన్ల భిక్షను బీసీ సమాజం ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోదని, బీసీ రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు చేసిన తర్వాతే సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని రాష్ట్రంలోని మూడు కోట్ల బీసీలు తీవ్రం గా వ్యతిరేకిస్తున్నారని స్పష్టం చేశారు.ప్రభుత్వం వెంటనే నిర్ణయాన్ని మార్చుకొని అఖిల పక్షంతో కలిసి ఢిల్లీకి వెళ్లి కేంద్రంపై ఒత్తిడి తెచ్చి పార్లమెంటులో రిజర్వేషన్ల చట్టం ఆమో దం పొందేలా కృషి చేయాలని కోరారు. రాబోయే రోజుల్లో ఇబ్రహీంపట్నం నియో జకవర్గంలోని అన్ని మండలాల్లో బిసి రిజర్వేషన్ కోసం కమిటీలు వేసి పెద్ద ఎత్తున సభ ఏర్పాటు చేసుకునే పోరాటం మరింత ఉధృతంగా చేసే విధంగా కృషి చేస్తామని తెలిపారు.

## అయ్యప్పస్వామి భక్తులకు ముస్లిం వ్యక్తి అన్నదానం

### మతసమరస్యాన్ని చాటి చెప్పిన మహమ్మద్ అలీ



**మొయినాబాద్ నవంబర్ 20 (జనంసాక్షి):** మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని హిమాయత్ నగర్ గ్రామంలో 41 రోజుల పాటు మండలకాలం దీక్షలో ఉన్న అయ్యప్పస్వామి భక్తులకు అదే గ్రామానికి చెందిన ముస్లిం వ్యక్తి మహ్మద్ అలీ బిక్షను (అన్నదానం) గురువారం ఏర్పాటు చేశాడు. హిమాయత్ నగర్ గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో ఆవరణలో ఉన్న అయ్యప్పస్వామి సన్నిదానం స్వా ములకు అన్నదానం ఏర్పాటు ఆయన మతసామరస్యాన్ని చాటి చెప్పాడు. వారి పక్కనే కూర్చోని భోజనం చేశారు. ప్రతి ఏడాది అయ్యప్ప స్వాములకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వ హిస్తున్నానని.. భగవంతుని ఆశీర్వాదంతోనే తాను కొద్దిపాటి సహాయం చేస్తున్నానని చెప్పారు. తనకు సహకరిస్తు న్న అయ్యప్ప భక్తులకు ధన్యవాదలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సన్నిదానం గురు స్వామి మురళి గురుస్వామి,మహేందర్ యాదవ్ గురుస్వామి సన్నిదానం స్వాములు ఉన్నారు.

## మోడల్ గ్రేవియర్డ్‌గా అభివృద్ధి, నిధుల మంజూరుతో మైనంపల్లికి ఘన సత్కారం



**అల్వాల్, నవంబర్ 20 (జనంసాక్షి):** మచ్చ బొల్లారం డివిజన్ బర్టన్‌గూడలోని హిందూ స్మశానవాటిక అభివృద్ధికి రూ.1 కోటి 90 లక్షలు మంజూరు చేయించడంలో కీలకపాత్ర పోషించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ లను స్మశానవాటిక కమిటీ గురువారం ఘనంగా సన్మానించింది. స్మశానవాటిక అభివృ ద్ధికి కావాల్సిన నిధులు పొందేందుకు పైస్థాయి అధికారులతో నిరంతరం అనుసంధానం చేస్తూ అనుమతులు పొందగలిగామని కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ తెలిపారు. స్మశాన వాటికను మోడల్ గ్రేవియర్డ్‌గా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధమయ్యాయని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి మాటలతో కాదు చేతలతో చేయడం అన్నదే తమ విధానమని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ స్మశానవాటిక కమిటీ సభ్యులు గుమ్మడి ఆనంద్ రెడ్డి, ఆకుల నర్సింగ్ రావు, పీడి. అశోక్ కుమార్, పుట్నాల కృష్ణ, రామచందర్ రెడ్డి, లడ్డు, భరత్ కుమార్ జైన్, శంకర్ యాదవ్, హరిబాబు పాల్గొన్నారు. అలాగే స్థానిక నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి, తోట లక్ష్మీకాంత్ రెడ్డి, సర్వేష్ యాదవ్, వేణుగోపాల్ రెడ్డి, కృష్ణా గౌడ్, సూర్య కిరణ్, శేఖర్, విఘ్నేశ్వర రెడ్డి, సంపత్ యాదవ్, పద్మ, నిర్మల, సుకన్య, విమల హాజరయ్యారు.

# పుణ్యలింగేశ్వరా స్వామి దర్శనంతో నా జీవితం ధన్యమైంది



సుప్రసిద్ధ సినీనటుడు రాజేంద్రప్రసాద్



**యాదాద్రి భువనగిరి (జనంసాక్షి):** జీవితంలో తాను ఎన్నో ఆలయాలు సందర్శించినప్పటికీ శ్రీ పుణ్యలింగేశ్వరా స్వామి ఆలయ దర్శనంతో తన జీవితం ధన్యం చేసుకున్నానని సుప్రసిద్ధ సినీనటులు, నట కిరీటి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ స్పష్టం చేసారు. గురువారం నాడు ఆయన యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ లో వెలిసిన శ్రీ పుణ్యలింగేశ్వరా స్వామి ఆలయాన్ని, అమ్మా నాన్న అనాథుల పుణ్యక్షేత్రాన్ని దర్శించుకున్నారు. కార్తీక మాసం చివరి రోజైన గురువారం నాడు పుణ్యలింగేశ్వర స్వామి క్షేత్రంలో పంచ మహా యాగాల పూర్ణహుతిని సమర్పించారు. ఆలయ వ్యవస్థాపకులు శ్రీ శంకర గురూజీతో పాటు రాజేంద్ర ప్రసాద్ చేతుల మీదుగా యాగాలను ముగించారు. అనంతరం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, ఇప్పటివరకు తాను ఎన్నో సినిమాల్లో నటించానని, అయితే "ఆ నలుగురు" చిత్రం మాత్రమే తనకు ఎంతో తృప్తి ఇచ్చిందని, అలాగే ఒకే చోటా అన్ని లింగాలు ఉన్న శ్రీ పుణ్య లింగేశ్వరా స్వామి ఆల య దర్శనం చేసుకోవడం అంతే తృప్తి ఇచ్చిందన్నారు. ఒకే చోటా మాన వ సేవా, మాధవ సేవా ఈ పుణ్యక్షేత్రంలో జరగడం గొప్ప విషయ మంటూ పుణ్యక్షేత్ర వ్యవస్థాపకులు శంకర గురూజీని ఆయన అభినందించారు.

# శ్రీ చైతన్య హై స్కూల్‌లో క్విజ్ పోటీలు



పాల్గొన స్కూల్ ప్రిన్సిపాల్ సామ అశోక్ రెడ్డి

**బోడుప్పల్ నవంబర్ 20 (జనంసాక్షి):** ఉప్పల్ డిపో సమీపంలోని శ్రీ చైతన్య హై స్కూల్ , బోడుప్పల్ బ్రాంచ్‌లలో 6వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థుల కోసం క్విజ్ పోటీలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయుడు సమా అశోక్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ సమా శోభారాణి మరియు డైరెక్టర్ సమా సాయి అభిషేక్ రెడ్డి ఆధ్వర్యంలో యశోదా హాస్పిటల్స్ వైద్య నిపుణుడు డాక్టర్ ప్రశాంత్ బాబు, జనరల్ మేనేజర్ శ్రీనివాస్ సహకారంతో నిర్వహించారు.పోటీల్లో హెల్త్, రామాయణం, రాష్ట్రాలు–రాజధానులు, యూనియన్ టెరిటరీస్, కరెంట్ అఫైర్స్ వంటి అంశాలపై ప్రశ్నలు సిద్ధం చేసి, విద్యార్థుల్లో సాధారణ జ్ఞానాన్ని పెంపొందించేలా కార్యక్రమం కొనసాగింది.విజేతలుగా నిలిచిన విద్యార్థులను ప్రత్యేకంగా సత్కరించి, కి బహుమతులు ,పతకాలు అందజేశారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి తోడ్పడిన యశోదా హాస్పిటల్స్ బృందం మరియు పాఠశాల అధ్యాపక వర్గానికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.



## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం

### ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి



**దోమ నవంబర్ 20 (జనంసాక్షి):** పరిగి నియోజకవర్గంలో రాబోయే స్థానిక సర్పంచ్ ఎలక్షన్ కోసం దోమ మండల బిజెపి కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి, తమ తమ గ్రామాలలో ప్రజలతో కలిసి బిజెపి పార్టీ చేసిన పనుల గురించి వివరిస్తూ సర్పంచ్ ఎన్నికలలో వార్డు మెంబర్లు , సర్పంచ్లు మన పార్టీ వాళ్లనే గెలిపించుకోవాలని కార్యకర్తలకు సూచించిన కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్, బిజెపి సీనియర్ నాయకులు శరత్ కుమార్ రెడ్డి.

## గురుస్వామిని సన్మానించిన శాంతి యువజన సంఘం అధ్యక్షుడు విఠల్

### హిమాయత్ నగర్ మహేందర్ యాదవ్ గురుస్వామి పాదయాత్ర ముగించుకొని రావడంతో ఘన సన్మానం

**మొయినాబాద్ నవంబర్ 20 (జనంసాక్షి):** మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని హిమాయత్ నగర్ గ్రామానికి చెందిన ముదిగొండ మహేందర్ యాదవ్ గురుస్వామి 18వ సారి అయ్యప్ప మాల ధరించి హిమాయత్ నగర్ నుంచి శబరిమలకు పాదయాత్రగా వెళ్లి అయ్యప్ప స్వామిని దర్శించుకొని బుధవారం హిమాయత్ నగర్ సన్నిధానానికి వచ్చారు. అజీజ్ నగర్ గ్రామానికి చెందిన అల్లం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప మహా పాదయాత్రలో బయలు దేరిన మహేందర్ గురుస్వామిని గురువారం హిమాయత్ నగర్ శాంతి యువజన సంఘం అధ్యక్షుడు కుమ్మరి విఠల్, మాల స్వామిలు, మహేందర్ గురుస్వామిని కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సన్నిధానం స్వాములు గ్రామస్తులు పాల్గొన్నారు.



## సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది

### రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి



**యాచారం, నవంబర్ 20 (జనంసాక్షి):** రైతుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర వ్యవసాయ రైతు కమిషన్ పని చేస్తుందని రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి అన్నారు. గురువారం వ్యవసాయ శాఖ ఉద్యాన శాఖ ఆధ్వర్య ంలో చౌదర్పల్లి లోని డ్రిప్ ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు ఇచ్చే కాసి మల్ల వెంకట రాములు వరి పంటను పరిశీలించారు. అనం తరం రైతు వేదికలో ఏర్పాటుచేసిన సమావేశంలో కోదండ రెడ్డి మాట్లాడా రు. రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుం దని రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. మండలంలోని రైతులంతా కూరగాయల సాగుకు మరింత ప్రాధాన్యం ఇవ్వాలని చెప్పారు. మార్కెట్ వ్యవస్థను విస్తరించడం ద్వారా రైతులకు లాభం చేకూరనున్నట్లు చెప్పారు. మండలంలో రైతులు ఇబ్బందులు పడకుండా ఉండేలా త్వరలోనే రైతు బజార్ ఏర్పాటు ప్రక్రియను అందుబాటులోకి తెచ్చేలా ప్రయత్ని స్తున్నామని అన్నారు. రైతులను ప్రధానంగా వేధించే దళారీ వ్యవస్థను తగ్గించేందుకు కసరత్తు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో రైతు కమిషన్ సభ్యులు కెవి ఎన్ రెడ్డి, మరికంటి భవాని, గోపాల్, జిల్లా వ్యవసాయ అధికారి డీ.ఉష, జిల్లా ఉద్యాన శాఖ , పట్టు పరిశ్రమ శాఖ అధికారి సురేష్, ఏడీఏ సుజాత, ఇబ్ర హీంపట్నం, యాచారం మండలాల వ్యవసాయ శాఖ, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# మేడ్చల్ జిల్లాలో అంతర్జాతీయ బాలల హక్కుల వారోత్సవాలు ఘనంగా నిర్వహణ



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 20 (జనంసాక్షి):** అంతర్జాతీయ బాలల హక్కుల వారోత్సవాలను మేడ్చల్ జిల్లా మహిళాశిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రజావాణి ఆవరణంలో ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు సరిత మాట్లాడుతూ, పిల్లలకు గౌరవంతో జీవించడం, విద్యా హక్కు, రక్షణ హక్కు వంటి మౌలిక హక్కులు తప్పనిసరి అని అన్నారు. ప్రతీ చిన్నారి ఆత్మవిశ్వాసం, ఆనందం, సమానత్వంతో ఎదగడానికి సురక్షిత వాతావరణం కల్పించాలన్నారు.అదనపు కలెక్టర్ రాధిక గుప్తా మాట్లాడుతూ, సమాజంలో ప్రతి చిన్నారికి సమానత్వం, అవగాహన, మంచి వాతావరణం లభించాలి. బాలల హక్కులు కేవలం మాటల్లో కాదు, నిజంగా రక్షించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.సిడబ్ల్యుసి చైర్‌పర్సన్ రాజారెడ్డి మాట్లాడుతూ, ప్రతి చిన్నారికి విద్యను పొందే పూర్తి హక్కు ఉందని, అందుకు ప్రభుత్వం, శాఖలు కలిసి పనిచేస్తున్నాయని తెలిపారు.జిల్లా సంక్షేమ అధికారి శారద మాట్లాడుతూ, బాలల హక్కుల ఉల్లంఘనలు ఎక్కడైనా గమనించిన వెంటనే 1098 టోల్‌ఫ్రీ నంబరుకు ఫోన్ చేయాలని ప్రజలను కోరారు. పిల్లలు పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యవంతంగా ఎదగాలని, విద్య ద్వారానే భవిష్యత్తు మెరుగుపడుతుందని సూచించారు. కార్యక్రమంలో డీఎం , హెచ్ఓ, జిల్లా విద్యాశాఖ అధికారులు, డీపీఆర్ఓ మేడ్చల్-మల్కాజిగిరి, బాలల సం క్షేమ కమిటీ సభ్యులు అర్చన, నాగ జయశ్రీ, రామ్మోహన్, జిల్లా బాలల పరి రక్షణ అధికారి ఇంతియాజ్ రహీం, బాలల సంరక్షణ విభాగ సిబ్బంది, నిర్వాహకులు మరియు పెద్ద సంఖ్యలో పిల్లలు పాల్గొన్నారు.

## బాలల హక్కులను కాపాడుతూ వారి అభివృద్ధికి ప్రోత్సహించాలి

ఎంపీడీవో వెంకన్ గౌడ్,ఎంఈఓ హరిలాల్



**బొంరాస్ పేట,నవంబర్ 20 (జనంసాక్షి):** బాలల హక్కులను కాపాడుతూ వారి అభివృద్ధికి ప్రోత్సహించాలని ఎంపీడీవో వెంకన్ గౌడ్,మండల విద్యాధికారి హరిలాల్ అన్నారు.గురువారం అంతర్జాతీయ బాలల దినోత్సవం పురస్కరించుకొని బాలసభ స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ రవి నాయక్,ఆర్ఐ శిరీష,పంచాయతీ కార్యదర్శులునాగరాజు,రాజేష్,వెంకటయ్య,సిద్ధు,నరేందర్,బసంత్ రెడ్డి, శోభారాణి, మహేశ్వరి,రాజేష్,సోనీ, నక్షత్ర,అంగన్వాడీ టీచర్లు,ఆశా వర్కర్లు, పాల్గొన్నారు.

## బాచుపల్లి దయ్యాలకుంట చెరువు కనుమరుగు




**నిజాంపేట్ నవంబర్ 20 (జనంసాక్షి):** కుతుబుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి నందు దయ్యాలకుంట చెరువు నామరూపాలు లేకుండా పూడ్చివేసి క్రికెట్ గ్రౌండ్ ఏర్పాటు చేయడం ఎంత వరకు సభవని సామాజిక కార్యకర్త ఆకుల సతీష్ తెలిపారు. భవిష్యత్తు కోసం చెరువులను కాపాడుకుందాం. కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని అదేవిధంగా పార్కు కోసం మరోచోట. మౌలిక వసతులు కల్పించుకోవలసిన అవసరం ఉంటుందని అలాగని ,చెరువులు పూడ్చి క్రికెట్ గ్రౌండ్లు చేసి కిరాయిలకు ఇచ్చే విధంగా చేయడమే విడ్డూరమని. ఇందుకోసం ఇరిగేషన్ అధికారులకి ఫిర్యాదు చేయడం జరిగిందని చెరువులను పార్కులను కాపాడుకోవడమే ప్రతి ఒక్కరి ప్రాథమిక లక్ష్యం గా పేర్కొన్నారు.

## మండల కేంద్రంలో బాలసభ



**మర్పల్లి నవంబర్ 20 (జనంసాక్షి):** చిన్నారులే దేశానికి విలువైన సంపదని భావి పౌరులైన వీరి భద్రత సంరక్షణ అభివృద్ధికి ప్రతి ఒక్కరు ప్రాధాన్యత ఇవ్వాలని మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్ అన్నారు. అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం సందర్భంగా వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా పంచాయతీ అధికారి ఆదేశానుసారం గురువారం మండల కేంద్రంలోని ఎంపీ ఓ శ్రీనివాస్, ఎంఈఓ అంజలయ్య ఆధ్వర్యంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల లో బాలసభ నిర్వహించారు. 8,9 తరగతి చదువుతున్న 60 విద్యార్థులను నాలుగు గ్రూపులుగా విభజించారు. విద్యార్థుల హక్కులు, పరిసర ప్రాంతాల్లో సురక్షితంగా లేదా భయంకరంగా ఏవైనా కనిపించాయా, అనే తదితర అంశాలపై మీ అంచనాలు ఎలా ఉన్నాయని వాటిపై చార్ట్స్ ను విద్యార్థులతో వేయించారు. విద్యార్థులు వేసిన చాటులను ఉన్నతాధికారులకు అందజేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మర్పల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి లక్ష్మి కాంత్, ఐసిడిఎస్ సూపర్వైజర్, అంగన్వాడి టీచర్, ఆశ వర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది వివిధ గ్రామపంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

## జాగృతి జనం బాటలో కవిత విమర్శలు



**రాజేంద్రనగర్, నవంబర్ 20 (జనంసాక్షి):** జన జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగం గా గురువారం రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని అత్తాపూర్ భూపా ల్‌నగర్ ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ, రెండు సంవత్సరాలుగా ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. వృద్ధులకు పింఛన్లు, మహి ళలకు ఇచ్చిన వాగ్దానాలు కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చ లేదని పేర్కొన్నా రు. అత్తాపూర్ భూపాల్‌నగర్‌లో 45 ఏళ్లుగా 25 ఎకరాల ఫారెస్ట్ భూమిలో నివసిస్తున్న పేదలకు వెంటనే పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వం ను కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నేతలు జాగృతిలో చేరారు.

## త్రాగునీటి బిల్లు కట్టలేక పోతున్నాం

### ఎమ్మెల్యేను కోరిన ఇందిరమ్మ కాలనీవాసులు



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 20 (జనంసాక్షి):** ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలో ఇందిరమ్మ కాలనీలో నెలనెల వస్తున్న నల్ల బిల్లులు కట్టలేమణి. స్థానిక ఎమ్మెల్యే మల్ రేడ్డి రంగారెడ్డి ని కలిసిన కాలనీవాసులు ఇందిరమ్మ కాలనీ అధ్య క్షులు లక్ష్మయ్య ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. కాలనీలో 5.6 అంత స్తు బిల్డింగులు ఉన్న యజమానులకు 182 రూపాయలు.ప్రతినెల వాటర్ బిల్లు వస్తుందని. అదే ఒక్క రూము కట్టుకొని నిరుపేదలు నివసిస్తుంటే అలా ంటి ఇండ్లకు ప్రతినెల 660 రూపాయలు నల్ల బిల్లు రావడంతో నల్ల బిల్లు భారంగా ఉందని. వాటిని కట్టలేకపోతున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువ చ్చారు. స్పందించిన ఎమ్మెల్యే ఇందిరమ్మ కాలనీలో నల్ల బిల్లులను సరిచేయా లని. హెచ్ఎండబ్ల్యూ ఎస్ ఎస్ బి. అధికారులను ఫోను ద్వారా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ గేట్ సమీపంలో చెట్టును ఢీ టిప్పర్ లారీ

### స్వల్ప గాయాలతో బయటపడ్డ టిప్పర్ డ్రైవర్



**చేవెళ్ల, నవంబరు 20 (జనంసాక్షి):** టిప్పర్ లారీ అదుపుతప్పి చెట్టును ఢీ కొట్టడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటన చేవెళ్ల మండల పరిధిలోని ఖానాపూర్ గేట్ సమీపంలో గురువారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండలం ఉడిత్యాల్ గ్రామానికి చెందిన వడ్డే శ్రీరామ్(28) టిప్పర్ డ్రైవర్ గా పని చేస్తున్నాడు. ఇటీవల హైదరాబాద్-బీజాపూర్ జాతీ య రహదారి 163 విస్తరణ పనులు కొనసాగుతున్నాయి. దీంట్లో భాగం గానే డ్రైవర్ వడ్డే శ్రీరామ్ చేవెళ్ల మండల పరిధిలోని అంతారం గ్రామం నుంచి రోడ్డు కోసం మట్టిని తరలిస్తున్నారు. ఇదే క్రమంలో గురువారం మధ్యాహ్నం మట్టిని తీసుకొని చేవెళ్ల వైపు వస్తుండగా ఖానాపూర్ గేట్ సమీపంలో అదుపుతప్పి టిప్పర్ చెట్టును ఢీ కొట్టింది. రోడ్డుపై మరో వాహనాన్ని ఢీకొని ఉంటే పెను ప్రమాదమే జరిగేదని స్థానికులు భయభ్రాం తులకు గురయ్యారు. స్థానికులు వెంటనే చేవెళ్ల పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు క్రేన్, జేసిబి సహాయంతో సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. టిప్పర్ ముందుకు భాగం పూర్తిగా నుజ్జు నుజ్జు కావడంతో డ్రైవర్ లారీలోనే ఇరుక్కుపోయాడు. జేసిబితో టిప్పర్ ను అక్కడి నుంచి తొలగించి డ్రైవర్ ను బయటికి లాగారు.ఈ ఘటనలో టిప్పర్ డ్రైవర్ శ్రీరామ్ కు స్వల్ప గాయాలు కావడంతో అతన్ని చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని చేవెళ్ల పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## ఆశా కార్యకర్తలకు యూనిఫామ్ చీరల పంపిణీ



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 20 (జనంసాక్షి):** మేడ్చల్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఆశా కార్యకర్తలకు ప్రభుత్వం పంపిన యూనిఫామ్ సారీలను పంపిణీ చేశారు. జిల్లాలో పనిచేస్తున్న ప్రతి ఆశా కార్యకర్తకు రెండు చీరలు చొప్పున అందజేశారు. ఆశా కార్యకర్తల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రతి సంవత్సరం అందించే యూనిఫామ్ చీరలను ఈ ఏడాది కూడా శాఖ తరఫున జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. ఉమాగౌరి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా. ఉమాగౌరి మాట్లాడుతూ.. గ్రామీణ, పట్టణ ఆరోగ్య సేవల్లో ఆశా కార్యకర్తలు ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నారని, ప్రజల ఆరోగ్యం కోసం అంకితభావంతో పనిచేస్తున్న ఆశా కార్యకర్తలకు శాఖ తరఫున అభినందనలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారులు, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ (ఎన్‌హెచ్ఎమ్), జిల్లా పబ్లిక్ హెల్త్ నోడల్ ఆఫీసర్, ఇతర ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

## పాదయాత్ర వెళ్లిన సతీష్ కుమార్ స్వామిని సన్మానించిన బాకారం సన్నిధానం స్వాములు



**మొయినాబాద్ నవంబర్ 20 (జనంసాక్షి):** మొయినాబాద్ మున్సిపల్ పరిధి లోని అజిత్ నగర్ గ్రామంలోని అల్లం శ్రీనివాస్ రెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన శబరిమల మహా పాదయాత్రలో బాకారం గ్రామానికి చెందిన సతీష్ కుమార్ స్వామి పాదయాత్ర విజయవంతంగా ముగించుకొని వచ్చిన సందర్భంగా బాకారం గ్రామ అయ్యప్ప స్వామి సన్నిధానం స్వాముల ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సన్నిదాన స్వాములు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బోడుప్పల్‌లో ఎన్టీఆర్ విగ్రహ తరలింపు ఆలోచనపై టిడిపి హెచ్చరిక

**బోడుప్పల్ నవంబర్ 20 (జనంసాక్షి) :**
బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అన్న ఎన్టీఆర్ విగ్రహాన్ని తరలించే ఆలోచన చేస్తున్నట్లు సమాచారం రావడం నేపథ్యంగా టిడిపి నాయకులు దీనిపై తీవ్ర ఆక్షేపణ వ్యక్తం చేశారు. మేడ్చల్ నియోజకవర్గ నాయకుడు వాసునూరి సన్నీ ఆధ్వర్యంలో గురువారం బోడుప్పల్‌లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మల్కాజ్గిరి పార్లమెంట్ స్థాయి నేతల సమావేశం జరగింది.సభకు మల్కాజ్గిరి పార్లమెంట్ కన్వీనర్ అశోక్ కుమార్ గౌడ్, ఇంద్రకీలాద్రి దేవస్థానం బోర్డు సభ్యుడు హరికృష్ణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎన్టీఆర్ విగ్రహాన్ని యథాతథంగా ఉంచాలని ప్రభుత్వాన్ని అశోక్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. విగ్రహాన్ని తాకే ప్రయత్నం చేస్తే తీవ్ర ప్రజా వ్యతిరేకత చెలరేగుతుందని హెచ్చరించారు. విగ్రహానికి అవసరమైన మరమ్మతులు తక్షణం పూర్తి చేసి ఘనంగా సభ నిర్వహించనున్నట్టు తెలిపారు.హరికృష్ణ మాట్లాడుతూ, "అన్న ఎన్టీఆర్ తెలుగు ప్రజల ఆరాధ్య దైవం. ఆయన విగ్రహాన్ని కదిలించే ప్రయత్నం ఎవరూ



చేయరాదు" అని అన్నారు. వాసునూరి సన్నీ మాట్లాడుతూ అభివృద్ధి పేరిట విగ్రహాన్ని తొలగించే ప్రయత్నం సహించేది కాదని, అది తెలుగు ప్రజల ప్రతీకమని స్పష్టం చేశారు. విగ్రహ మరమ్మతులు పూర్తి చేసిన అనంతరం విగ్రహ ప్రాంగణంలోనే సభ ఏర్పాటు చేస్తామని తెలిపారు.సభలో టిడిపి నాయకులు రాములు, సంజీవ గౌడ్, నరసింహ, జంగారెడ్డి, ఉమాశంకర్, జగన్మోహన్ రెడ్డి, వెంకటేష్, గాలయ్య, రామోలు శ్రవణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ జిల్లాలో 'ఇండియా స్టాండ్ అప్'

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 20 (జనం సాక్షి) :**"ఇండియా స్టాండ్ అప్" పేరుతో చేపట్టబోయే కార్యక్రమంపై ఏర్పాట్లను మేడ్చల్%-%మల్కాజిగిరి జిల్లా అధికారులు సమీక్షించారు. సమావేశంలో డైరెక్టర్ ఉమా శంకర్ (%ఔణ ం జఔ% శాఖ), క్రైమ్ అగైనస్ట్ ఉమెన్ విభాగం, అండర్ సెక్రటరీ, మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు. గ్రామాలు, కమ్యూనిటీ స్థాయిలో మహిళలు, బాలికలపై జరిగే వేధింపులు, దాడులు, అక్రమ కార్యకలాపాలను అరికట్టేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

పిల్లల భద్రత, బాలికల రక్షణ, మహిళలపై హింస నివారణ, సామాజిక అవగాహన పెంపు, న్యాయ సహాయంపై అవగాహన వంటి అంశాలపై సమావేశంలో చర్చించారు. అదనంగా ఆశా వర్కర్లు, సహాయకులు, వెంటనే స్పందించే బృందాలు, బాలల రక్షణ సిబ్బందికి శిక్షణలు ఇవ్వాలని నిర్ణయించారు. సమావేశంలో శ్రీమతీ రాధా గుప్తా (అదనపు కలెక్టర్, మేడ్చల్ జిల్లా), శ్రీమతీ కవిత కార్తీక్ (జిల్లా వైల్ఫేర్ అధికారి, %ఔజణ ం రాజ% శాఖ), మేడ్చల్ జిల్లా అధికారులు పాల్గొన్నారు. మహిళలు, బాలికలను సురక్షితంగా ఉంచే చర్యల్లో జిల్లా యంత్రాంగం మరింత బలోపేతం అవుతుందని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో సేఫ్ వన్ స్టాప్ సెంటర్ (%ూరాజ%), హెూంస్ నుంచి వచ్చిన మహిళా మండళ్ల ప్రతినిధులు, సేవా సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, సమాజ సేవకులు కూడా పాల్గొన్నారు. మహిళా%-%శిశు సంక్షేమ కార్యాలయం చేపడుతున్న కార్యక్రమాలు సమర్థవంతంగా అమలవుతున్నాయని జిల్లా అధికారులు పేర్కొన్నారు.

# కర్కోటకుడు ఈ ఎంఈఓ..!

రాములు వికారాబాద్ జిల్లా విద్య అధికారి రేణుక దేవికి రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. మర్పల్లి మండల విద్యాధికారి అంజిలయ్యపై ఏడు ఆరోపణలపై డిఇఓకు ఫిర్యాదు చేశారు. అందులో ముఖ్యంగా విద్యార్థినిల పట్ల మహిళ ఉపాధ్యాయుల పట్ల లైంగిక వేధింపుల విషయంలో ఫిర్యాదు చేశారు. బొట్టు చెదరకుండా ఇంటికి వెళ్ళొద్దని విద్యార్థినిల పట్ల అసభ్యంగా ఎంఈఓ మాట్లాడుతున్నారని, మహిళ ఉపాధ్యాయురాల పట్ల ద్వంధర్థాలతో లైంగికంగా లొంగదీసుకోవడానికి ప్రయత్నిస్తున్నారని డిఈఓకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో మహిళ ఉపాధ్యాయురాలు విద్యార్థినిల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని వివరించారు. ప్రసూతి సెలవులు మంజూరు చేయడానికి ఎంఈఓ అవినీతికి పాల్పడుతున్నారని ఉపాధ్యాయురాలు ఆరోపించారు. 2024 సంవత్సరానికిగాను మధ్యాహ్న భోజనం బిల్లు చెల్లింపుల్లో ఎంఈఓ నిర్లక్ష్యం వ్యవహరించి ఒక ఏజెన్సీకి ఇవ్వవలసిన డబ్బులు మరో ఏజెన్సీ బ్యాంకు ఖాతాలో జమ చేసి ఉద్దేశపూర్వకంగా ఏజెన్సీ సభ్యులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. మరో ఆరు పాఠశాలల బిల్లులు చెల్లింపులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఈ విషయమై ఫిర్యాదు చేస్తే సస్పెండ్ చేయిస్తామని ఉపాధ్యాయులను బెదిరిస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. పీఎం శ్రీ పథకం కింద నిధుల మంజూరు జరిగితే వార్షికోత్సవం, విద్యార్థులను విహారయాత్రకు తీసుకువెళ్లడం, క్రీడా సామాగ్రిలను కొనుగోలు చేయకుండా అవినీతికి టీఎస్ యుటిఎఫ్ ఫిర్యాదులో పేర్కొంది. ఈ విషయమై వికారాబాద్ విద్యాధికారి రేణుకా దేవిని ప్రశ్నించగా టీఎస్ యుటిఎఫ్ యూనియన్ మర్పల్లి మండల విద్యాధికారి అంజిలయ్య పై ఫిర్యాదు చేశారని ఈ విషయమై వివరణ ఇవ్వాలని ఆదేశించినట్లు తెలియజేశారు.

## ప్రజాసేవకు అంకితమైన మన ఎంపీ క్షేమంగా ఉండాలి

**బిజెపి వికారాబాద్ అసెంబ్లీ కోఆర్డినేటర్ వడ్ల నందు**

**వికారాబాద్ నవంబర్ 20, (జనంసాక్షి):**
ఇటీవల కాలంలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డికి గుండె చికిత్స జరిగినందున వారి నివాసానికి వెళ్లి పరామర్శించిన భారతీయ జనతా పార్టీ వికారాబాద్ నియోజకవర్గం కోఆర్డినేటర్ వడ్ల నందు, మర్పల్లి ,ధారూర్ మరియు మోమిన్పేట్ మండల బీజేపీ అధ్యక్షులతో రామేశ్వర్ రెడ్డి ,రాజ్ నాయక్ ,ఆశి రెడ్డి నాయకులతో కలిసి పరామర్శించడం జరిగింది, ప్రజాసేవకే అంకితమైన చేవెళ్ల ఎంపీ క్షేమంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ రంగా రెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహా రెడ్డి, బిజెపి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నాయకులు భుజంగా రెడ్డి,మాజీ సర్పంచ్ యాదవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రపతి భవన్‌లో బాలల దినోత్సవం

**గండీడ్, నవంబర్ 20 (జనంసాక్షి) :**
బాలల దినోత్సవం సందర్భంగా పీఎం జెడ్పిహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాల గండేడ్ నుంచి 20 మంది విద్యార్థులు, 5 మంది ఉపాధ్యాయులు న్యూఢిల్లీలోని రాష్ట్ర పతి భవనంలో జరిగిన బాలల దినోత్సవం ఉత్సవాల్లో పాల్గొని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసి ఆశీర్వాదం తీసు కున్నారని పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఆర్ జనార్ధన్ తెలిపారు. ఈ నెల 12 నుంచి 17 వరకు దేశ రాజధానిలోని ప్రతిష్టాత్మక, చారిత్రక ప్రదేశాలైన రాష్ట్రపతి మ్యూజియం, రాష్ట్రపతి భవనం, ప్రధాన మంత్రి సంగ్రహాలై భారతదేశ కొత్త, పాత పార్లమెంటు భవనాలు, ఇండియా గేటు, వార్ మెమోరియల్, గాంధీ మెమోరియల్ ఇందిరా గాంధీ మెమోరియల్, లోటస్ టెంపుల్, కుతుబ్మినార్, జంతర్ మంతర్, బిర్లా మందిరం, స్వామి నారాయణ్, అక్షరధామ్ తదితర ప్రదేశాలను, పంజాబ్ రాష్ట్రంలోని ప్రతిష్టాత్మక గురుద్వార్, గోల్డెన్ టెంపుల్, జలియన్వాలాబాగ్ తో పాటు వాఘ బార్డర్‌ను సందర్శించారని, వీటితో పాటు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని ఫతేపూర్ సిక్రీ, ఆగ్రాలోని తాజ్ మహల్, మధుర లోని ప్రేమ మందిర్, శ్రీకృష్ణ జన్మభూమి తదితర ప్రాంతాలను సందర్శించడం జరిగి ందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యా విహారయాత్రకు వెళ్లిన ఉపాధ్యాయులు వి. జనార్ధన్, జె. అనంతరమణాచారి, గంటా శ్రీనివాస్, శ్రీవాణి, పుష్పలత లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. జనార్ధన్ అభినందించారు.

# రాజేంద్రనగర్ జోన్ అదనపు డీసీపీ సూచనలతో దేవాలయాలకు సోలార్ భద్రత

ప్రవేశపెట్టడం ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి దేశంలోని ప్రముఖ బ్యాంకులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బిఐ) 50 యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (యూబీఐ) 10 కెమెరాలకు సీఎస్ఆర్ తో నిధులు అందించాయని, గ్రామీణ దేవాలయ భద్రత కోసం ఇలాంటి రిమోట్ సర్వేలెన్స్ సొల్యూషన్లను సీఎస్ఆర్ కు అనుసంధానించడం దేశంలో ఇదే మొదటిసారి అని అధికారులు తెలిపారు. చిలుకూరు బాలాజీ ఆలయ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ అదనపు డీసీపీ కె.శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ఇదొక అత్యవసర భద్రత చర్యగా ఆయన అభినందించారు. ఎస్బిఐ డీజీఎం.సలీల్ శుక్ల, రీజినల్ మేనేజర్ నితిన్ కుమారులు మాట్లాడుతూ.. రిమోట్ సర్వేలెన్సును సీఎస్ఆర్ లో చేర్చడం ద్వారా గ్రామీణ ప్రాంతా దేవాలయాలకు కొత్త రక్షణ మార్గంగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు. మొయినాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు సి.ఎస్.రంగరాజన్ నాయకత్వం వహించారని, గ్రామీణ దేవాలయాల్లో విద్యుత్ సరఫరా లోపం ధ్వంసం వంటి సమస్యల దృష్ట్యా సోలార్ ఆధారిత పర్యవేక్షణ అత్యవసరమని ఆయన తెలిపారు. సోలార్ కెమెరాలతో 24 గంటల పర్యవేక్షణ నేర నివారణ భక్తుల భద్రత వంటి అంశాలు బలోపేతం కావడంతో పాటు గ్రామీణ దేవాలయాల మౌలిక వసతుల్లో పర్యావరణ సాంకేతికతకు ప్రోత్సాహం లభిస్తుందని ఆయన అన్నారు. చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు సీ.ఎస్.రంగరాజన్ మాట్లాడుతూ..ఎస్బిఐ, యూబీఐ, స్థానిక పోలీస్ శాఖకు కృతజ్ఞతలు తెలుపుతూ.. ఈ ప్రాజెక్టు ద్వారా దేశవ్యాప్తంగా దేవాలయ సముదాయాల కోసం సీఎస్ఆర్ ఆధారిత సామాజిక భద్రత మోడల్ గా నిలుస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు నరసింహారావు, వెంకన్న, సుభాష్, నయిముద్దీన్, జబీనా బేగం, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 24న కోడంగల్ నియోజకవర్గానికి రానున్న సీఎం రేవంత్ రెడ్డి

**ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ ప్రతీక్ జైన్,ఎస్పీ నారాయణరెడ్డి**



**బొంరాస్ పేట,దుద్యాల/కొడంగల్ నవంబర్ 20(జనం సాక్షి):** ఈనెల 24వ తేదిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గానికి రానున్న సందర్భంగా బొంరాస్ పేట మండల పరిధిలోని ఎన్కేపల్లి గ్రామ శివారు నందు రెండు ఎకరాల భూమిలో అక్షయ పాత్ర కిచెన్ షెడ్ భూమి పూజ కోసం స్థలం,మ్యాపును వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డితో కలిసి వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ గురువారము పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో చర్చించారు. అనంతరం దుద్యల్ మండలం హకీంపేట్ శివారు నందు ఏర్పాటు చేయనున్న ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాట్లను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ కలెక్టర్ హర్ష చౌదరి,కొడంగల్ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి,డీఎస్పీ శ్రీనివాస్,ఆర్ అండ్ బి అధికారి శ్రీధర్ రెడ్డి,తహసిల్దార్ రాంబాబు,అక్షయపాత్ర ఫౌండేషన్ చైతన్య శరత్, అధికారులు పాల్గొన్నారు.

# వంద పడకల ఆసుపత్రి నిర్మాణం చేయాలని భాజపా రిలే నిరాహారదీక్షలు

**మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం**

**చేవెళ్ల, నవంబరు 20 (జనంసాక్షి)** వంద పడకల ఆసుపత్రి నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం కోరారు. చేవెళ్లలో 100 పడకల ఆసుపత్రి నిర్మిస్తామని గొప్పలు చెప్పిన స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య నేటికి వంద పడకల ఆసుపత్రిపై ఎందుకు నోరు విప్పడం లేదని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం ప్రశ్నించారు. వంద పడకల ఆసుపత్రి నిర్మాణం కోసం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని శంకర్ పల్లి చౌరస్తాలో రిలే నిరాహార దీక్షను గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో 100 పడకల ఆసుపత్రులు పూర్తయ్యాయి. నేటికి చేవెళ్లలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం ఎందుకు జరగలేదో నియోజకవర్గం ప్రజలకు ఎమ్మెల్యే కాలే యాదయ్య సమాధానం చెప్పాల్సిన అవసరముందన్నారు. గత రెండు సంవత్సరాల క్రితం తెలంగాణ ప్రభుత్వం రూ.17 కోట్ల 50 లక్షల నిధులు వంద పడకల ఆసుపత్రి నిర్మాణం కోసం కేటాయించింది. నిధులు మంజూరైన పనులు ఎందుకు చేపట్టలేదో ప్రజలకు చెప్పాలన్నారు. చేవెళ్ల నియోజకవర్గం అభివృద్ధిపై స్థానిక ఎమ్మెల్యేకు




చిత్తశుద్ధి లేదన్నారు. చేవెళ్లలో వెంటనే వంద పడకల ఆసుపత్రి నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మరిన్ని ఉద్యమాలను చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భాజపానాయకులు కంజర్ల ప్రకాష్, దేవర పాండురంగారెడ్డి, చేవెళ్ల మండల అధ్యక్షులు శ్రీకాంత్, మొయినాబాద్ మున్సిపాలిటీ అధ్యక్షులు శ్రీకాంత్ శంకర్పల్లీ మున్సిపాలిటీ అధ్యక్షులు దయాకర్ రెడ్డి, డా.వైభవ్ రెడ్డి, అత్తెల్లి అనంత్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మిట్ట వెంకట రంగారెడ్డి, వాసుదేవ్ ఖన్నా, పత్తి సత్యనారాయణ, శ్రీనివాస్, క్రిష్ణగౌడ్, కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.